# గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్

## సెప్టెంబర్ నెల రివ్యూ


స్వీయ రచన: దాడిశెట్టి శ్యామ్‌కుమార్

యం.యస్.సీ, బి.ఏడ్, బీ.సీ.జే

( ఫ్రీలాన్స్ జర్నలిస్టు )

సెల్.నెంబర్:9492097974

# సమస్య పరిష్కారానికి చక్కటి మార్గం- గ్రీవెన్ సెల్

: నేరుగా అధికారుల దృష్టికి ప్రజా సమస్యలు :

: ప్రజా సమస్యలు ఏకకాలంలో పరిష్కారం :

: సమస్యరహిత నగర దిశగా గ్రేటర్ వరంగల్ :

*" సమస్యలు లేని ప్రజా జీవనం అంటూ ఉండదు తలచుకుంటే పరిష్కరించబడని సమస్య అంటూ ఏది ఉండదు, అందుకు భాధ్యతయుతమైన అధికారులు ఉండకపోరు అలాంటి వరంగల్ మహానగర మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించే అధికారులు ఉన్నారు . ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ ప్రజల భాగస్వామ్యంతో సామరస్య ధోరిణిలో సమస్యలను అధిగమిస్తూ ప్రజలతో అధికారులు మమేకమై ఉండటం మునుముందు నగరం సమస్యరహిత ఆకర్షనీయ మహానగరంగా రూపుదిద్దుకుంటుంది."*

: పలు అభివృద్ధి పనులలో ముందుంటున్న వరంగల్ మున్సిపల్ మహానగర పాలక సంస్థ అదే రీతిలో వివిధ డివిజన్‌లలో ఉన్న సమస్యలనునేరుగా పరిశీలించి వెనువెంటనే సమస్య పరిష్కర దిశగాచర్యలు తీసుకుంటుంది ,సమస్యలు అనేవి సర్వ సాధరణం కాని వెనువెంటనే వాటిని పరిష్కరించుకుంటే సమస్య అనేది సులభతరం ఇందుకు ప్రజల సంపూర్ణ భాధ్యత సహాకారం చాలా అవసరం మరి అలాంటి విషయాలలో అధికార యంత్రాంగం నగరవాసులకు ఎల్లవేళలా తోడై ఉంటూ అందరి సహాకారంతో సమస్య సాధనలో సాద్యమైనంత త్వరలో సమస్యలకు చక్కటి మార్గం చూపిస్తుండటంతో ప్రజలలో హర్షం వ్యక్తం అవుతుంది . ఈ క్రమంలో నగర వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను బల్దియా ప్రధాన కార్యలయంలో ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్‌ను ఏర్పాటు చేస్తూ నగర వాసుల ఆర్జీలు స్వీకరించి అన్ని విభాగాల అధికారుల సమక్షంలో భాద్యతయుతంగా ప్రతి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషిచేస్తున్నారు .నగర కమీషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ ,అదనపు కమీషనర్ శ్రీ సాహీద్ మసూద్ తో పాటు సంవర్థవంతమైన అధికార యంత్రాంగం ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ నగరాన్ని సమస్యరహిత మహనగరంగా ఉంచే దిశగా ముందుకు కదులుతున్నారు. స్మార్ట్ సీటిలో చోటుదక్కించుకున్న నగరం మునుముందు ప్రజలప్రత్యక్ష భాగసామ్యంతో నగరాభివృద్దిని వేగవంతం చేస్తూ ప్రజల

ను ప్రతి కార్యక్రమాలలో ప్రత్యక్ష భాగసామ్యులుగా చేస్తుంది . నగరంలో మౌళిక వసతుల విషయంలో వెనువెంటనే సమస్య సాధనకు జవాబుధారితనంతో సంవర్ధవంతంగా తగు ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించే దిశగా నగర కమీషనర్ శ్రీ సర్ఫారాజ్ అహ్మద రాజీ లేని విధంగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారు ప్రజల బాగస్వామ్యంతో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారు. నగరంలో ప్రధానంగా త్రాగునీరు , పారిశుధ్యం డ్రైనేజీ సీసీ రోడ్ల , ప్రజాఆరోగ్యం, వీదిధీపాలు పించన్లు . తదితర సమస్యలపై గ్రీవెన్స్ లో అధికారుల సమక్షంలోనేరుగా అర్జీ ధారుల సమస్యను పరిష్కరించే తీరులో సంబంధిత వింగ్ అధికారులు కూడా ఎక్కడా రాజీ లేకుండా సమస్య సాధనకు ప్రజలతో మమేకమవుతూ సాధ్యమైనన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత ముందుకు పోతూ కమీషనర్ శ్రీ సర్ఫారాజ్ అహ్మద్ టోల్‌ఫ్రీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది . నగరవాసుల సమస్యలలో దాదాపు చాలా మొత్తంలోనే ఇప్పటివరకు పరిష్కారం లభించింది ప్రజల్లో నైతిక స్థైయిర్యాన్ని నెలకొల్పుతూ నేనుసైతం నగరాభివృద్దిలో సమీదనంటూ నగరవాసులో నూతన ఉత్తేజాన్ని కల్పిస్తూ అన్ని వర్గాల ప్రజలను సమస్య సాధనలో భాగసామ్యంచేస్తూ అధికార యంత్రాంగం సమస్య సాధనలో నగర పూరోగాభివృద్ధి లో వరంగల్ మహానగర మున్సిపల్ సిబ్బంది తమదైన జవాబుధారితనాన్ని ప్రదర్శిస్తుంది. నగర కమీషనర్ అదేశాల మేరకు ఆకర్శనీయ నగరంగా వరంగల్ మహా నగరాన్ని తీర్చి దిద్దుటలో గ్రేటర్ వరంగల్ నగరాభివృద్ధి సంస్థ నిర్విరామంగా కృషిచేస్తుండటం తో నగర వాసులలో ఆనందం వ్యక్తం అవుతుండటం అధికారులు మరంత రెట్టించిన ఉత్సాహంతో నగర సమస్య సాధనకు కృషి చేస్తున్నారు..

# సమీక్షలతో అధికారులు అప్రమత్తం..

:అధికారులకు దిశ నిర్దేశాన్నిస్తున్న కమీషనర్ :

:పరిస్థితులను పర్యవేక్షిస్తున్న అదనపు కమీషనర్ :

*" అధికారులు నిరంతరం ప్రజల ప్రయోజాలను దృష్టిలో ఉంచుకొని వారికవసరమైన కార్యక్రమ నిర్వహన సేవలను అందిస్తారు. ఈ క్రమంలో ఏ చిన్న పొరపాట్లు జరగకుండా ప్రజా శ్రేయస్సుకై పనితీరును మెరుగుపర్చుకుంటూ సంబంధిత అధికారులు ప్రజల కొర్కై శ్రమిస్తారు. ప్రజ సమస్యలపై స్పందిస్తారు ఈ క్రమంలో మహానగర కమీషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు కమీషనర్ శ్రీ సాహిద్ మసూద్ సంయుక్తంగా వివిధ శాఖల అధికారు పనితీరును సమీక్షించి తగు సలహాలు సూచనలు చేస్తూ ప్రజల సహకారంతో నగరాన్ని త్వరిత గతిన అభివృద్ధి పధంలోకి తీసుకుపోతున్నారు "*

నగరాభివృద్దిలో అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ నగరకమీషనర్ శ్రీసర్ఫరాజ్ అహ్మద్ నగరాభివృద్దిలో తనదైన ప్రత్యేకశైలిని ప్రదర్శిస్తున్నారు. వివిధ విభాగాలలోని వింగ్ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ నగర ప్రజల్లో విశ్వాసాన్ని చూరగొంటున్నారు. నగరంలోని సమస్యల పట్ల ప్రత్యేక దృష్టిని సారిస్తున్నారు. నగరాన్ని సుందర నగరమంగాతీర్చి దిద్దుటకు పరిశుభ్రతపై దృష్టిసారించి నగరంలో పర్యావరణ సమతుల్యాని కాపాడుటకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నారు.మురికివాడలను కూడా సందర్శిస్తూ అక్కడి ప్రజల్లో పారిశుద్యంపై సంబంధిత అధికారులతో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా తక్కువ వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఎకో మరుగుదొడ్లపై ప్రజల్లో సమగ్ర అవగాహనను మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ ) కల్పిస్తుంది. వికాస్ పౌండేషన్ అద్వర్యంలో మురుకి వాడలలో నిర్మిస్తున్నా ఎకో మరుగుదొడ్ల పనితీరును కమీషనర్ పర్యవేక్షిస్తున్నారు. వర్మీకంపోస్టు తయరయ్యే గుంతలను తీసే ఏకో మరుగుదొడ్ల నిర్మాణ తీరునుతెలుసుకోవడానికి నగర కమీషనర్తో హైదరాభాద్ వెళ్ళి వచ్చిన మెప్మా సిబ్బంది ఎకో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టారు.

**అన్నిరకాల దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్‌లు తప్పనిసరి :-** నగర కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అదేశానుసారం వరంగల్ మహానగరంలోని అన్ని రకాలైన దుకాణధారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్‌లు పొందిఉండాలని మున్సిపల్ కార్పోరేషన్ అదనపు కమీషనర్ శ్రీ సాహిద్ మసూద్ దుకాణధారులకు సూచించారు.బల్దియా కార్యలయం లో శానిటరీఇన్‌స్పెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్యహించి మహనగరపాలక సంస్థ లోని అన్ని దుకాణధారులు ట్రేడ్ లైసెన్సలు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నగరంలో పరిసర ప్రాంతంలోని హెూటళ్ళు ,వాణిజ్య సంస్థలు, ఫంక్షన్ హాల్లు. భార్అండ్ రెస్టారెంట్‌లు తప్పని సరిగా యూజర్ చార్జీలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని శ్రీ సాహిద్ మసూద్ సబ్బందికి ఆదేశాలిచ్చారు.

**సహాయాక సంఘాల బ్యాంక్ రుణాలు వ్యక్తిగత ఖాతాల్లోకి :-**బ్యాంక్ ద్వారా రుణాలు పోందే స్వయం సహాయక సంఘాల సభ్యుల బ్యాంక్ రుణాలు వ్యక్తిగత ఖాతాలో కి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మెప్మా ఇన్‌చార్జ్ పీడి బ్యాంకర్లను ఆదేశించారు ఈ సందర్భంగా ఐకేపి భవనంలో టౌన్ లెవల్ బ్యాంకర్ల సమీక్ష సమావేశంలో మెప్మా పిడీ. బల్దియా అదనపు కమీషనర్ శ్రీ సాహీద్ మసూద్ బ్యాంక్ రుణాలను టార్గెట్ల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలు కూడా స్వచ్ఛసమరం స్వచ్ఛ భారత్ స్వచ్ఛ తెలంగాణా వంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యులై నగరాభివృద్ధిలో సహకరించాలని అదనపు కమీషనర్ శ్రీ సాహిద్ మసూద్ సంఘాలకు పిలుపు నిచ్చారు.

# ప్రగతి పథంలో స్మార్ట్ సిటీ పథకం

: అమలుకు మరిన్ని కీలక నిర్ణయాలు:

: స్మార్ట్ సిటి ఢిల్లీ సదస్సుకు నగర కమీషనర్ :

:డిటైల్ ప్రాజెక్టు రిపోర్టుకు కన్సల్‌టెంట్ ఎంపిక :

*“ దేశవ్యాప్తంగా ఎంపికైన స్మార్ట సిటీలలోని నగరాల కమీషనర్ల సమేశానికి వెళ్లివచ్చిన వరంగల్ మహా నగర కమీషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ స్మార్ట్ సిటీ రూపకల్పనకు మరింత వేగవంతమైన కార్యక్రమ నిర్వహనను చేపట్టారు. ఇందులో భాగంగా బల్దియాలో చాలా ఎండ్లుగా ఒకే చోట పనిచేస్తున్న అధికారులకు బదిలీలు చేపట్టి సంవర్దవంతమైన అధికార గనంతో నగరాభివృద్ధిపై దృష్టి సారించారు బల్దియా ఉద్యోగులు తమ పనితీరును మెరుగు పరుచుకునేందుకు అవసరమైన వృత్యాంతర శిక్షణను సిబ్బందికి ఇప్పించాలనే సమాలోచనలో కమీషనర్ ఉన్నారు.*

–ఇటివల దేశరాజధాని న్యూఢిల్లీలో కేంద్రమంత్రి వెంకయ్య నాయుడు అద్యక్షతన జరిగిన స్మార్ట్‌సిటీ కమీషనర్‌ల సమావేశానికి నగర కమీషనర్ శ్రీ సర్ఫారాజ్ అహ్మద్ హాజరయ్యారు .ఈ సమావేశానకి దేశం మొత్తంగా స్మార్ట్ సీటీకి ఎంపికైన తొంబై ఎనమిది మున్సిపల్ మహానగర కమీషనర్‌లు హాజర య్యరు స్మార్ట్‌సిటీ ధిశా నిర్దేశ్యాలను అమలు విధానాలను ఈ సమావేశంలో చర్చించారు.

**పారిశుద్ధ్య పనులపై కమిషనర్ సమీక్ష::** –బల్దియా కార్యాలయంలో ఐటిసీ, ప్రజారోగ్య అధికారులతో పారిశుద్ధ్య పనులు చెత్త సేకరణపై నగర కమీషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ సమీక్ష సమావేశం నిర్వ హించారు. ప్రతి ఇంటి నుండి సేకరించిన చెత్తను పొడిచెత్త, తడిచెత్తగా వేరు చేసి పొడిచెత్తతో ఆధాయం వచ్చే విధంగా ఐటీసీ తో ఒప్పందం ప్రకారం సూచించిన కేంద్రాలలో అమ్మకాలుచేస్తారు

వచ్చిన ఆధాయం కార్మికులకు ఇస్తారు పొడిచెత్త సేకరణకు గానూ త్వరలో నగరంలో పదహారు కేంద్రాలు పనిని ప్రారంభిస్తాయని కమీషనర్ సూచించారు. అదేవిధంగా నగరాన్ని క్లీన్ సిటీగా ఉంచేందుకు ఘన వ్యర్థాల నిర్మూలనపై అందరు శిక్షన పొందాలని, శానిటరి జవాన్లు పాత్ర కీలకమైనదని కమీషనర్ శ్రీ సర్ఫరాజ్అహ్మద్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు . ఐటీసీ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఇంటింట సేకరించిన పొడిచెత్తను పదహారు పొడిచెత్త కొనుగోలు కేంద్రాలకు తోపుడు బండ్లతో పారిశుద్ధ్య కార్మికులు తీకువస్తారు. ఇందుకు గానూ పొడిచేత్త సేకరణకు ప్రతి ఇంటికి ప్లాస్టిక్ భ్యాగులు అందించేందుకు అధికారులు సన్నహాలు ప్రారంబించారు .

**డీపిఆర్ కన్సల్టెంట్ కై బల్ధియా ప్రతిపాధనలు:-** ఆదర్శ నగరాల సరసన ఎంపికైన వరంగల్ డాక్యుమెంట్ స్కోర్‌కార్డుల కోసం ప్రైవేట్ కన్సల్‌టెంట్‌ను ప్రతిపాదించగా వచ్చిన కన్సల్‌టెంట్‌లో లియో (ఎల్ఈఏ) సంస్థ తక్కువగా పదిహేడు లక్షలకు డీపీఆర్ తయారు చేసేందుకు ముందుకు వచ్చింది. దీనితో స్మార్ట్ సిటీ నివేధిక త్వరలో తయారుకానుంది. స్మార్ట్ సిటీ డీపీఆర్ కన్సల్టెన్సీల ఎంపికను అదనపు కమీషనర్ శ్రీ సాహిద్ మసూద్ కూడిన ప్రత్యేక కమీటి సభ్యులు పర్యవేక్షించారు.

## ఆదర్శనగరాభివృద్ధిలో  నేనుసైతం-అంటున్న బల్దియా అధికారులు

: విలీన గ్రామాలలో హరితహార కార్యక్రమాలు ;

: ట్రఫిక్ డే ర్యాలీలో పాల్గోన్న గ్రేటర్ అధికారులు:

: రెండు కోట్లతో స్మార్ట్ సిటీ  సమగ్ర ప్రణాళిక :

*" అందరిది ఒకే మాట ఒకే భాట వరంగల్ మహా నగరాన్ని అన్ని వసతులతో కూడిన మహానగరంగా తీర్చిదిద్దడమే ఈ విషయంలోఎంత పెద్ద పదవిలోనున్నవారైనసరె ఆదర్శవంతమైన నగరాభివృద్ధికి నేనుసైతం అంటున్నారు "*

వరంగల్ నగర అదనపు కమీషనర్ శ్రీ సాహిద్ మసూద్  నగర పాలకసంస్థ పరిధి లో  సంపూర్ణ అక్షరాస్యత సాదించిన విలీన దూపకుంట గ్రామన్ని సందర్శించారు. విలీన గ్రామాల  పురోగాభివృద్ధి లో ప్రజలందరు భాగస్వామ్యులు కావాలని నగరాభివృద్దిలో  సహకారం  అందజేయాలని అదనపు  కమీషనర్ ఈ సందర్భంగా  అన్నారు .అనంతరం  యువజన సంఘలు  మహానగర పాలక పట్టణ పేదరిక  నిర్మూలనా సంస్థ  లతో కలసి విలీన గ్రామంలో మొక్కలు నాటారు. గ్రేటర్ వరంగల్  మున్సిపల్  కార్పోరేషన్ పరిధిలోని వివిధ విభాగాల అధికారులు సైతం విలీన  గ్రామాలను  సందర్శించి  గ్రామ మౌళిక వసతుల అభివృద్ధికి  కృషి చేస్తారని  శ్రీ సాహిద్ మసూద్  అన్నారు. విలీన  గ్రామాలలో మహిళలు  వివిధ స్వచ్ఛంద  సంస్థలు  యువజన  సంఘాలు  అన్ని  వర్గాలవారి  ప్రత్యక్ష భాగ స్వామ్యంతో  హరితహారం కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామాలను సుందరవనాలుగా రూపొందించుకోవాలని  అదనపు కమీషనర్ పిలుపినిచ్చారు.

**ట్రాఫిక్డే ర్యాలీలో నగర కమీషనర్:-** నగరంలో ప్రయాణికుల సౌకార్యార్థం ట్రాఫిక్ సమస్యలు రాకుండా  ప్రతిఒక్కరు సహకరించి నగరాన్ని  ప్రమాదరహిత సుందర నగరంగా ఉండేలా నగరాన్ని  ఆదర్శవంతం చేయాలని జిల్లా అధికారులు అన్నారు. ట్రాఫిక్ డేను పురస్కరించుకొని నగర ట్రాఫిక్పోలిస్ ఆద్వర్యంలో కాజీపేట చౌరస్తలో నగర  ఏసీపీ  ట్రాఫిక్ నిబందనలుపై ప్రజల్లో అవగాహన సదస్సు  ర్యాలీ నిర్వహించారు.  ఈ సందర్బంగా నేనుసైతం అన్నట్లు  జిల్లా కలెక్టర్ నగర పోలీస్ కమీషనర్, మున్సిపల్  మహానగరపాలక సంస్థ కమీషనర్ శ్రీ సర్ఫారాజ్ అహ్మద్ ట్రాఫిక్ పోలీస్  అవగాన ర్యాలీలో పాల్గోని  అందరి భాగసామ్యంతో నగరాన్ని

ప్రమాదరహిత నగరంగా ఉండేందుకు తమ వంతు కృషిచేస్తామన్నారు.

**ఆకర్షణీయ నగర ప్రక్రియకై పక్క ప్రణాళికలు:** స్మార్ట్‌సిటీ సమగ్ర ప్రణాళిక రూపకల్పనకు రెండుకోట్ల రూపాయలను హైదరాభాద్‌లో జరిగిన స్మార్ట్ సిటీ ప్రాంతీయస్థాయి సమావేశంలో కేంద్ర పట్టణాభివృద్దిసంస్థ మంత్రి రెండుకోట్ల రూపాయలను నగర కమీషనర్ శ్రీ సర్ఫ్రారాజ్ అహ్మద్‌కు అందజేసారు. ఈ రూపాయలతో స్మార్ట్‌సిటీ డీపీఆర్‌ను పూర్తి స్థాయిలో రూపొందించు కోవడానికి వరంగల్ మహానగరానికి మార్గం సుగమమైంది. స్మార్ట్ సిటీపై కేంద్రం జారిచేసిన మార్గదర్శాల ననుసరించి నగరంలో మౌలికవసతుల రూపకల్పన, వైద్యం , విద్యా, సిటిజన్‌చార్టర్,పార్కింగ్, సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్, అభివృద్ధి చెందుతున్నటువంటి కాలనీలు అభివృద్ధి చెందని కాలనీలలో కార్యచరణ మొదలైన విషయాలలో ప్రజ లను పూర్థి స్థాయిలో భాగస్వామ్యులను చేస్తూ డీపీఆర్‌లోఎప్పటి కప్పుడు బల్దియా అధికారులు సమాచారాన్ని నిల్వచేసి స్మార్ట్ సిటీ అభివృద్దిని వేగవంతం చేస్తారు.

**పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్‌క్యాంపు;**నగర పారిశుద్ద్యం, పరిశుభ్రత అంశాలలో పారి శుద్ద్య కార్మికులే కీలకమైనవారని అలాంటివారి ఆరోగ్యన్ని ఎప్పటికప్పుడు మెరుగు పర్చుకునేందుకు బల్దియా అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. నగరకమీషనర్ శ్రీ సర్ఫ్రారాజ్ అహ్మద్ పారిశుద్దకార్మికుపై ప్రత్యేక శ్రద్ద చూపిస్తుండటం తో ఇండియన్ మెడికల్ అసోషియేషన్ ఆద్వర్యంలో గ్రేటర్ వరంగల్ మహానగరంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మకులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. అనంతరం ఆరోగ్య విషయంలో కార్మికులకు సంబంధిత వైద్యులు తగు సలహాలు, జాగ్రత్తలను, సూచనలను చేసారు.

**నగర పారిశుద్ద్యంలో మహిళా సంఘాలు:–**నగరాన్ని క్లీన్ సిటీగా ఉంచడానికి పొడిచెత్త సేకరనలో మహిళలకు అవగాహనను కల్పించి వారిని ప్రత్యక్ష భాగస్వామ్యు లను చేసేందుకు బల్దియా అధికారులు సదస్సులు నిర్వహించారు. ఐటిసీ ఆద్వర్యంలో మహిళా సంఘ సభ్యులకు పొడిచెత్త సేకరణలో శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా నగర అదనపు కమీషనర్ శ్రీ సాహిద్ మసూద్ మహిళా సంఘ సభ్యులకు పలు సూచనలు సలహాలు చేశారు.

# ఈ-సేవలతో  గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్

:సాంకేతిక పరిజ్ఞానంతో గ్రేటర్ పరిపాలన:

:కంప్యూటర్లలో మహానగర సంస్థ రికార్డులు:

*"నేటి ఆధునిక జీవనయానంలో కానిదేది అసాధ్యం అన్నట్లు నేటి నవీన నారిక  ప్రపంచంలో ప్రతి ఒక్కరికి సాంకేతిక పరిజ్ఞాణ ఉపయోగం తెలిసితీరాల్సిందే. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాల్సిందే. ఈ క్రమంలోనే  వరంగల్ మున్సిపల్ మహానగర పాలక సంస్థ  కార్యకలాపాలను పటిష్ట పరుచుకునేందుకు పారదర్శకతతో కూడిన  పాలనను అందించడాని  ప్రజలకు  జవాబుధారితనాన్ని  కల్పించుటకు  అధునాతన  సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ  కాగిత రహిత సేవలకు శ్రీకారంచుట్టింది "*

:వరంగల్  మహానగరపాలక సంస్థ విస్తీర్ణం విశీన  గ్రామాలతో  ఎక్కువకావడంతో పరిపాలన సౌలభ్యం కొరకు ఇకనుండి  ఈ-సేవలను  అందిస్తుంది. ఈ క్రమంలో నగర పాలక సంస్థ అన్ని శాఖాలో  పనిచేస్తున్న  సిబ్బందికి  కంప్యూటర్ పనితీరు ఉపయోగంపై శిక్షనను ఇచ్చారు.సంస్కరణలో భాగంగానే గ్రేటర్లో ఈ-కార్యలయాలు పనిచేస్తున్నాయి. పరిపాలన సంబంధించిన  అన్ని  విషయాలను డిజిటలైజేషన్ చేసేందుకు  నగర కమీషనర్శ్రీ సర్ఫారాజ్ అహ్మద్  ప్రత్యేక దృష్టి సారించారు. ఇందు లో భాగంగానే నగరపాలకసంస్థ  ఈ-సేవలను ప్రజలలో కి తీసికెళ్లి ప్రజల భాగస్వా మ్యాన్ని పటిష్టపరచాడానికి  సమగ్ర ప్రణాళికలను బల్దియా అమలుచేస్తున్నది. గ్రేటర్ పరిధిలోని వివిద విభాగాలకు చెందిన అధికారులకు సిబ్బందికిఈ-ఆఫీస్ పై అవసర మైన శిక్షనను ఇచ్చారు.   ఢిల్లికి చెందిన నేషనల్  ఇనిస్టిట్యుట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సెంటర్ సంస్థకు చెందిన ప్రతినిధితో    నగర పరిపాలన ఫైల్ ఫ్రసెసింగ్పై పవర్ పాయింట్  ప్రజంటేషన్  ధ్వారా  సిబ్బందికి శిక్షణను ఇప్పించారు . ఉద్యోగులకు కంప్యూటర్లు అందజేసి యూజర్ ఐడి,పాస్వర్డ్లను   కేటాయించడంతో ఇకనుండి మహానగరంలోని పట్టణ ప్రణాళిక, అర్బన్  మలేరియా, పన్నుల విభాగం ఆడిట్, ఇంజనీరింగ్ పట్టణ పేదరిక నిర్మూలనా తదితర విభాగాలలో ఆన్లైన్ ఈ-సేవలు

ద్వారా పనులను సులభతరంచేసుకోవచ్చు. ఈ–సేవలతో సిబ్బందికి పని సులభతర మౌతుంది. పెండింగ్ పనులకు ఆస్కారంఉండదు. పనియొక్క అభివృద్ధి ఏ ధశలో ఉందో తెలుసుకోవచ్చు కంప్యూటర్ నుండి డిజిటల్ సంతకాలతో పనులు పూర్తిచేయ డానికి వీలుంటుంది. పరిపాలన గాడి తప్పకుండా సక్రమైన భాద్యత విధానం జవాబు దారితనంతో నగర ప్రజలకు పూర్తి స్థాయిలో పరిష్కృత సేవలు అందించుటలో ఈ–నగరపరిపాలన ప్రజలందరికి అందుభాటులోకి వచ్చింది.

**ఈ–టయిలెట్స్ కు బల్దియా కసరత్తు :–** నగరాన్ని క్లీన్ సిటిగా ఉంచడానికి ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నగరంలో సంపుర్ణంగా పారిశుద్ధ్యాన్ని అమలు చేవిధంగా ఈ–టయిలెట్స్‌ను మున్సిపల్ మహానగరాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయబోతుంది. ఇందుకు గాను కేరళరాష్ట్రనికి చెందిన ఎర్రం సైంటిఫిక్ సొల్యూషన్ ప్రైవేట్ సంస్థ తో బల్దియా ఒప్పందంకుదుర్చుకుంది. ఈ సంస్థ నగరంలోని హన్మకొండవేయిస్తంభాల ఆలయం, పబ్లిక్ గార్డెన్ ,నక్కలగుట్ట కాళోజీ విగ్రహం సమీప ప్రాంతాలలో ఈ–టాయిలట్స్ నిర్మాణ పనులు ప్రారంభించనుంది. ఈ–టాయిలెట్లలో నీటిసదు పాయం కొరకు నిటి ట్యాంకును అనుసంధానంచేస్తారు. వెంటిలేషన్, లైటింగ్ సదుపాయం కూడా ఉంటుంది సంబందిత భాక్స్‌లో కాయిన్ వేస్తే టాయిలెట్ తలుపులు తెరుచుకుంటాయి. క్లీన్ సీటిని దృష్టిలో ఉంచుకొని మునుముందు వీలైనన్ని ఈ–టయిలెట్స్‌ను నగరంలోని ప్రధాన కూడలల్లో ఏర్పాటు చేయిటకు బల్దియా సన్నహాలు ప్రారంభించింది.

# ఇంటింట బయోటాయిలెట్స్-వ్యర్థాలతో సేంద్రియ ఎరువు

**: బయోటాయిలెట్స్ నిర్మానాలకు సన్నహాలు:**

**:రీసైక్లింగ్ పద్ధతిలో వ్యర్థాలనుండి ఎరువు;**

స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోని మహనగరపాలక సంస్థ పరిధిలోని ఇళ్ళలో సుమారు పదమూడు వేల బయోటాలెట్స్ నిర్మాణాలకు నగరపాలక సంస్థ ప్రతి పాధనలు సిద్దంచేసింది. నగర కమీషనర్ శ్రీ సర్ఫారాజ్ అహ్మద్ నేతృత్వంలోని అధికార బృందం వివేకనంద సేవా సమితి సహకారంతో నగరంలోని ఇళ్ళలో బయో టాయిలెట్స్ నిర్మించేదుకు ప్రణాళికలు రూపొందించుకొని దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంభాలకు రూపాయలు పన్నెండువవేలతో రెడిమెడ్ బయో టాయిలెట్స్ నిర్మానానికి రూపకల్పనచేసింది.నగరపాలక సంస్థ అధికారులు సుమారు ఆరునెలలోపు పదమూడువేల బయోటాలెట్స్ నిర్మానాలను లక్ష్యంగా పెట్టుకొని పనులపై దృష్టి సారించారు.

**బయోటాయిలెట్స్ సామాగ్రి తయారి నగరంలోనే :-**తక్కువ ఖర్చుతో తయారయ్యే బయోటాయిలెట్స్ సామాగ్రి తయారీ కేంద్రాన్ని నగరంలోని పోతనా ఆడిటోరియం ఆవరణలో ఏర్పాటు చేస్తారు. తక్కువ స్థలంలో సుమారు మూడునాలుగు రోజుల్లో తయారయ్యే బయోటాయిలెట్స్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో రీసైక్లింగ్ చేయవచ్చు . తద్వారా సేంద్రియ ఎరువును పొందవచ్చు . ఆత్యాధునిక శాస్త్ర సాంకేతి పరిజ్ఞాన్నానంతో తయారయ్యే బయోటాయిలెట్స్ కు సంబందించిన రెడిమెడ్ సామాగ్రి నగరంలోనే తయారవుతుండటంతో నగరవాసులు బయోటాలెట్స్ నిర్మాణాలపై ఆసక్తి కనబరుస్తున్నారు.

**బయో విధ్యుత్ ను ఉపయోగించుకుంటున్న బల్దియా:-** తడి,పొడి చెత్తను సేకరిస్తున్న బల్దియా అధికారులు ఇప్పటికే పన్నెండు కేడబ్ల్యు బయోవిద్యుత్‌ను బాలసముద్రం లో

నిర్మించిన బయోగ్యాస్ ప్లాంట్ద్వారా  ఉత్పత్తి చేస్తున్నారు      మరో ముందడుగువేసి కార్పోరేషన్ పరిసరప్రాంతంలో  ముక్కిపోయినకాయగురలు ఆహారవ్యర్థాలను ఉపయోగించి మరో ప్లాంట్ను నెలకొల్పి ప్రయోగాత్మకంగా ఇరవైనాలుగు కేడబ్ల్యు విద్యుత్తును ఉత్పత్తి చేస్తు గ్రేటర్   ప్రధాన కార్యలయాంలో బయో విద్యుత్ సరఫరాకు సన్నహాలు ప్రారంబించారు.

# నగర పార్కుల అభివృద్ధికి  బల్దియా గ్రీన్ సిగ్నల్

: రూ.118.82 కోట్లతో ప్రతిపాధనలు :

: అభివృద్ధి పథం లోకి 21పార్కులు   :

కేంద్ర ప్రభుత్వ పథకంమైన అమృత్ నగరానికి మంజూరవడంతో వరంగల్ మహానగరంలోని పార్కులు అభివృద్ధిచెందనున్నాయి. అటల్ పట్టణ రూపాంతీకరణ లో భాగంగా పిల్లలకు పెద్దలకు ఉపయోగ పడే విధంగా నగరంలోని ఇరవై ఒక్క పార్కులను అభివృద్ధి పరిచేందుకు వరంగల్ మహా నగర పాలక సంస్థ రూపాయలు 118.82 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపింది. ప్రస్తుతం రూపాయలు 2.50 కోట్లతో రాబోవు ఐదేళ్ళలో ఇరవై ఒక్క పార్కులను అభివృద్ధి చేయాలని బలిద్దియా అధికారులు ప్రతిపాధనలు సిద్ధం చేసారు. ఈ క్రమంలో 2015–16 సంవత్సరానికిగానూ వరంగల్ పుప్పాలగుట్ట లోని హరిజన వాడ పార్కు , ఉర్సు సుభాష్ పార్కు, హన్మకొండలోని పాత ఆర్టీఏ ఆఫీస్ పక్కనున్న శ్రీనగర్ కాలనీ పార్కు ఎక్సైజ్ కాలనీలోని సెంట్రల్ పార్కు కాజీపేటలోప్రగతినగర్ కు సంబంధించిన వాసంతి విహార్ను అభివృద్ధి చేస్తారు 2016–17సంవ్సరానికి గానూకీర్తినగర్ ఏపీహెచ్బీ కాలనీ పార్కు ,భట్టుపల్లి సాయినాథ్ ఎంక్లేవ్ పార్కు ,వడ్డేపల్లిలోని యస్బీహెచ్ పార్కు , మడికొండలోని సుప్రియా పార్క లను అభివృద్ధి చేస్తారు. 2017–18 సంవత్సరానికి గానూ వరంగల్ లోని టీఆర్టీ కాలనీ పార్కు, వంగపహాడ్ హేమ ఎసిటేట్ పార్కు, మొగిలిచర్ల పార్కు బాలసముద్రం ఏకశిలాపార్కును అభివృద్ధి పథంలోకి తీసుకుంటారు.2018–19 సంవత్సరానికి వరంగల్లోని క్రిష్టియన్ కాలనీ పార్కు, హన్మకొండ సహకార్ నగర్ పార్కు మడికొండలోని హిల్ వి ఏపీహెచ్బీ పార్కు , మొగిలిచర్ల లోని మారుతి సిటీ పార్కును అభివృద్ధి చేస్తారు. . 2019–20లో వరంగల్ ఎల్బీనగర్ టెలికం నగర్ పార్కు, పుప్పాల గుట్ట బ్యాంక్ కాలనీపార్కు, హన్మకొండలోని మిలీనియం పార్కు, వడ్డేపల్లి టీఎన్జీఓస్ కాలనీ పార్కులను అమృత్ పథకం కింద అభివృద్ధి పరపరచాలనే లక్ష్యంతో బల్దియా అధికారులు ప్రణాళికలు తయారుచేశారు.

**భద్రకాళి చెరువుకు మహర్దశ :–**రాష్ట్రరాజధాని హైదరాభాద్ లోని ట్యాంక్ బండ్ తరహాలో గ్రేటర్ వరంగల్ లోని భద్రకాళి చెరువును సుందరీకరిస్తారు.హృదయ్ పథకం కింద భద్రకాళి చెరువు , వెయ్యిస్థంబాలగుడి పునరుద్దరణ, పద్మాక్షిగుట్ట, గుండం హేరిటేజ్ సిటీ,దర్గా కాజీపేటను ఆదునీకరించుటకు గానూ ఎంపవర్ కమిటీ రూపాయాలు 15కోట్లు మంజూరి చేస్తూ పనులకు ఆమోదం తెలిపింది. చెరువులు పరిసర ప్రాంతాలలో బోటింగ్ , పిల్లలు ఆడుకోవడానికి చిన్న చిన్న పార్కులు , ఆటవస్తువులు, క్యాంటిన్లు . చెరువు పరిసరాల్లో డిజైన్లైట్స్, పర్యాటకులు ఆహ్లాదం పొందేందుకు గ్రీనరీ తదితరఏర్పాట్లు చేయనున్నారు.

# స్వచ్ఛ వరంగల్ కార్యా క్రమాలకు శ్రీకారం

: పర్యవేక్షనలో అదనపు కమీషనర్:

: స్వచ్ఛ కార్యక్రమ నిర్వహనకు లోగోలు:

గత సంవత్సరం అక్టోబర్ రెండవ తేది నుండి ప్రారంభమైన స్వచ్ఛబారత్ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్గించుటకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రత్యే క కార్యక్రలు చేపట్టింది. ఈ సందర్భంగా మహానగరపాలక సంస్థ అదనపు కమీషనర్ శ్రీ సాహిద్ మసూద్ అధికారులతో కార్యక్రమ సమీక్ష సమేవేశాలు నిర్వ హించారు. స్వచ్ఛ వరంగల్ పై డాక్టర్మాలిని రూపోందించిన మూడు లొగోలను పవర్ ప్రజంటేషన్ చేశారు. మొదటి లోగో గజరాజు, రెండవ లోగో సప్తపది, మూడో లోగో వరంగల్ తోరణం ఈ మూడు లోగోలపై ఓటింగ్ నిర్వహించి ఎంపికైన లోగో ద్వారా స్వచ్ఛ వరంగల్ కార్యక్రమ నిర్వహనను చేపట్టనున్నారు.

**సిటిజన్ చార్ట్ అమలుకు చర్యలు:-** అన్ని విభాగలా అధికారులు, సిబ్బందితో సమవేశమైన బల్దియా అదనపు కమీషనర్ శ్రీ సాహిద్ మసూద్ నగరంలో సిటీజన్ చార్టర్ను తప్పనిసరిగా ఆమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఆస్తి పన్నులు, ట్రేడ్ లైసెన్స్లు , బిల్డింగ్, నల్లా ఆర్డీలు,రివిజన్,సమాచారహక్కుచట్టం దరఖాస్తులు , అభివృద్ధి పనులపై శ్రీ సాహిద్ మసూద్ ప్రత్యేక దృష్టి సారించారు. మహానగరపాక సంస్థకు సరియైన రీతిలో ఆదాయం పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కమీషనర్ అధికారులను ఆదేశించారు.

**స్మార్ట్ సిటీ విజన్పై ప్రజాభిప్రాయ సేకరణ:-**కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ జాబితాలో వరంగల్ మహానగరాన్ని చేర్చడంతో కేంద్రానికి డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ అందజేయ్యలనే లక్ష్యంతో ఆన్లైన్లో ప్రజాభిప్రాయాన్ని తెలుకోనున్నారు, భవిష్యత్ను దృష్టిలో ఉంచుకొని వరంగల్ మహానగరం ఏరీతిలో అభివృద్ధి చెందాలో అందుకు కావలసి కార్యచరణ ఎలా ఉండాలో ప్రజాల ఆలోచనల సమాహారంగా అభిప్రాయాలుండాలని గ్రేటర్ అదికారులు కోరారు. నగర చారిత్రిక ప్రత్యేకత, సంస్కృతి సాంప్రదాయాలు, పర్యవరణం , నగంరలోని అన్ని ప్రాధాన్యతాంశాలపై ప్రజలు , మేధావి వర్గాల వారు యాభై పదాలకు మించకుండా సలహాలు, సూచనలు పంపించాలి ,స్మార్ట్ సిటీ సలహా ఫొరం మూడు ఉన్నతమైన సలహాల ను సూచనలను ఎంపికచేసి బహుమతులను అందజేస్తారు. స్మార్ట్ సిటీపై ప్రజా అభిప్రాయల ను సలహా ఫోరానికి పంపించాల్సిన వెబ్సైట్ల www.gwmc.gov.in లో లాగిన్ చేయవచ్చు smartciti;visionfortheసిటీలింక్పై క్లిక్ చేయాలని అక్టోబర్ ఆరవ తేది వరకు ప్రజలనుండి మహానగర పాలక సంస్థ అధికారులు సలహాలు సూచనలను స్వీకరిస్తారు .

# అభివృద్ధి పనులలో గ్రేటర్ వరంగల్

:పార్కుస్థలల్లో హాకర్ జోన్ల ఏర్పాటుకు సన్నహాలు;

: ఎన్నికల ఏర్పాటులో అధికార యంత్రాంగం:

*" గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధి పనులలో ముందుకు దూసుకుపోతుంది. నగరాన్ని సౌకర్యవంతమైన సిటీగా తయారుచేయడానికి అధికార యంత్రంగాం నిర్విరామం కృషిచేస్తూనేంది.అన్ని విభాగాల అధికారులను సమన్వయ పరుస్తూ నగర కమీషనర్ శ్రీ సర్ఫారాజ్ అహ్మేద్ నగరాన్ని ఆకర్శనీయనగరంగా తిర్చిదిద్దుటలో నిమగ్నమైఉన్నారు.:: "*

నగరాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్ళడనికి నగరవాసుల ప్రత్యక్ష భాగసామ్యంతో అధికారులు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు ఇందులో బాగం గా హన్మకొండ చౌరస్తాను విశాలమైన కూడలిగా తయారు చేయబోతున్నారు. పక్క ప్రణాళిక లతో నిట్ నిపునుల సహకారంతో ఇరుకు రోడ్లను విశాలరోడ్లుగా మార్చేందుకు సన్నహాలు ప్రారంబించారు. నగర కలెక్టర్ వరంగల్ మున్సిపల్ కమీసనర్ శ్రీ సర్ఫాఆజ్ అహ్మేద్ లు కలసి హన్మకొండ చౌరస్తాను పరిశీలించి ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా రోడ్ల విస్తరణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రయానికుల సౌకార్యార్థం హన్మకొండ చౌరస్త పరిసరప్రాంతాలల్లో రోడ్డుకిరువైపుల అక్రమంగా నిర్మించిన కట్టడాలను సంబందిత అధికారులు కూల్చివేసి రోడ్డు విస్తరణకు మార్గం సుగమం చేసారు.

**హాకర్ జోన్స్ ఏర్పాట్లకు బల్దియా సన్నద్ధం :-** నగరంలోని చిరు వ్యాపారులకు హన్మకొండ బస్స్టాండ్ ఆవరణ , నేతాజీ సుభాస్చంద్రబోస్ పార్కు స్థలాల్లో హాకర్స్ జోన్ ఏర్పాటులో బల్దియా కమీషనర్ దృష్టి సారించారు. ట్రాఫిక్కు అంతరయం కలుగకుండాప్రజలు కొనుగోలు చేసుకొనేందుకు హకర్స్ జోన్ ఎర్పాటు ప్రక్రియలో సమగ్రమైన ప్రణాళికలతో ముందుకుపోతు న్నారు.

**ఎన్నికల ఎర్పాటులో బల్దియా అధికారులు:-**నగరంలో యాభై ఎనిమిది డివిజన్లలో ఆరువంద ల యాభైమూడు పోలింగ్ కేంద్రాలలో త్వరలో జరగబోయె మహనగర పాలకసంస్థ ఎన్నికల కు అధికారులు ఏర్పాట్లలో ఉన్నారు.ఇప్పటికే పోలింగ్ కేంద్రాలకు సరిపడా ఎలాక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎం)ను నిపుణులు పరిశీలించి ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు.